# ఘనముగా జరిగిన పెడన మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం








**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 13**

మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ - పెడన 2025-26 వార్షిక సం లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమము ఉదయం 10 గంటలకు బస్టాండ్ సెంటర్లో గల విశ్వభారతి హైస్కూల్ లో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వర రావు,జిల్లా మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ ముదిగొండ వీర భద్ర శాస్త్రి,జిల్లా కోశాధికారి సత్యన్నారాయణ,జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, మచిలీపట్నం మానవత అధ్యక్షులు జి.కిషోర్ కుమార్ ,ఉపాధ్యక్షులు బొమ్మిడి స్వామి, డైరెక్టరు ఆదిత్య, మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సేవకుల సమక్షంలో నిర్వహించటం జరిగినది. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ నూతన కార్యవర్గముతో పాటు డైరెక్టర్స్ బోర్డ్,అడ్వైజరీ బోర్డ్ అనే మరో రెండు విభాగముల వారితో ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగినది. డైరెక్టర్స్ బోర్డ్ డైరెక్టర్ మట్టా రాధా కృష్ణ మూర్తి,చైర్మన్: ఏ.వి.జి.ఎస్.అర్. ప్రసాద్(గౌరి),కో చైర్మన్: వూటుకూరి సుబ్బారావు,కన్వీనర్:బెల్లంకొండ లక్ష్మణ్,నక్కా రాజేంద్ర ప్రసాద్ దాసరి,జగన్నాథం(జగన్),కొలవెన్ను దిలీప్ కుమార్,ఆకురాతి జనార్ధన్ కాలేపు సూరిబాబు,2025-26 నూతన కార్యవర్గంఅధ్యక్షులు పేరిశెట్టి నాగరవి,ప్రధాన కార్యదర్శి కాగితశంకరసాంబశివరావు,కోశాధికారి:కొట్టుకోటేశ్వరరావు,ఉపాధ్యక్షులు: మొహమ్మద్ బాబు,సహాయ కార్యదర్శి: సిద్ధాని సత్యనారాయణ,ఈ.సి వైద్యం: చేవూరు వెంకట విజయకుమార్,ఈ.సి విద్య:అబ్దుల్ కుర్షిద్ బేగం,ఈ సీ ఎమర్జెన్సీ: రౌతుల పైడిరాజు,ఈ.సీ అవేర్నెస్: యక్కల పీతంబరదర రావు,అడ్వైజరీ కమిటీ:డా సి హెచ్ హరిదాసు,.డా యక్కల రవి బాబు,కొసనం వెంకట సత్యనారాయణ,తోట రంగనాథ్ (హరిబాబు),కొల్లూరి రాధా కృష్ణ గుప్తా,ఇర్ఫాన్ పాషా,అబ్దుల్ మోమిన్ పుట్టి కృష్ణ ప్రసాద్,కుర్మా హిమ గిరిధర్ లను ఎన్నుకొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు వ్యాసమహర్షి పురస్కారాలు.





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 13**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన ఇరువురు మహిళ ఉపాధ్యాయు లకు వ్యాస మహర్షి పురస్కారాలు లభించాయి. జ్ఞాన సంపదకు తొలి గురువు,మహా భారతం భాగవతం అష్టాదశ పురాణాలు రచించి వేద జ్ఞానాన్ని ఈ ధరిత్రి పై తన శిష్యులకు బోధించిన జ్ఞాన సంపదనుప్రసాదించిన వేద వ్యాసుని జయంతి ఆషాడ పూర్ణిమ సందర్భంగా విద్యా బోధన చేస్తూ ధర్మకార్యాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కారాలను హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన బాపట్లలో నిర్వహించారు. ఆ సందర్భంగా ఉపాధ్యాయురాలుగా మరియు ధార్మిక మండలి ధర్మచారిగా,సాధన మండలి అధ్యక్షురాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బూర్లె అరుణకుమారికి ఈ సత్కారాన్ని అందించారు.మరో ఉపాధ్యాయురాలు మద్దుల నలిని చంద్ర కిషోర్ కు అందించారు. నల్లిని ఉపాధ్యాయురాలు గానే కాక అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటారు. వీరిరువురికి శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతి పూజ శ్రీ శివ స్వామి (తాళ్లాయపాలెం) వేగిసేన నరేంద్ర శర్మ అవార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో అవ్వా రు శ్రీనివాసరావు,డేగల మహేష్,దోగుపర్తి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక గురువుకు ఘన సత్కారం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 13**

క్రైస్తవ్యం అంటే కేవలం సంఘం మాత్రమే కాకుండా సాక్ష్యం గా నిలవాలని రెవరెండ్ డాక్టర్ లూథర్ రిచర్డ్ సన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని క్రీస్తు లూథరన్ దేవాలయానికి ఆహ్వానించబడిన వేదాంత కళాశాల విశ్రాంత అధ్యాపకులు రెవరెండ్ డాక్టర్ కొల్లూరి లూథర్ రిచర్డ్ సన్ వాక్య సందేశం అందించారు.మొదటిగా స్థానిక సంఘంస్థులు కరతాళ ధ్వనులతో ఘనంగా ఆహ్వానించటం జరిగింది.ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ కొల్లూరి లూథర్ రిచర్డ్ సన్ సందేశం లో క్రైస్తవ సంఘము ప్రపంచం లో ఘనమైన చారిత్రక నేపథ్యం కలదని అలాంటి సంఘం గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న భట్టిప్రోలు లో స్థాపించ బడడం దేవుని ప్రణాళిక అని,దేవుని పట్ల నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం స్థానిక సంఘ కాపరి రెవరెండ్ దాసరి రవీంద్ర వర్మ మాట్లాడుతూ రెవరెండ్ డాక్టర్ కొల్లూరి లూథర్ రిచర్డ్ సన్ వేదాంత అధ్యాపకునిగా ఎంతోమంది నీ గొప్ప కాపరులు గా తీర్చి దిద్దారు అని వారి సేవలు అనిర్వచనీయం అని కొనియాడారు. అనంతరం స్థానిక కాపరి,సంఘ పెద్దలు, స్త్రీల సమాజం వారు శాలువా,జ్ఞాపిక తో దంపతులను సన్మానించారు.

## తల్లికి వందనం పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది - ఎమ్మెల్యే కాగిత

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 13**

తల్లికి వందనం, పింఛన్ల పంపిణీ చెల్లింపులో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని 12 వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన తెలిపారు. పి 4 కార్యక్రమం తో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం చంద్రబాబు నాయుడు త్వరలోనే అమలులోకి రానున్న అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాల అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, 12వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా.పావని చందన. నారాయణరావు, టిడిపి వార్డు ఇన్చార్జు పరసా. జితేంద్ర,వీణం. శ్రీనివాస్, కమ్మగంటి వెంకటేశ్వరరావు (బాబు ) వెలికట్ల ప్రసాద్, తమ్మా. భీమయ్య,యక్కల. బసవ, సేనాపతి అజయ్ కుమార్, వాసా.సాంబశివరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డు దీక్షనందుడు, పరసా. సూర్యనారాయణ, కారుపర్తి శ్రీనివాసరావు,మట్టా. బుజ్జి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మండల ఆర్యవైశ్య సంఘం

# అధ్యక్షులుగా వెంకట ఉమామహేశ్వరరావు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 13**



మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో భట్టిప్రోలు మండల, పట్టణ ,యువజన ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. 2025-2027 సంవత్సరాలకు ఈ కమిటీల నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తూనుగుంట్ల సాయిబాబా, ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు,విశిష్ట అతిథిగా తెనాలి పురపాలక సంఘ మాజీ చైర్మన్ పెండ్యాల వెంకటరావు,ప్రమాణ స్వీకార కార్యక్రమ నిర్వహణ కొరకు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు వ్యవహరించారు. భట్టిప్రోలు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా చన్నా వెంకట ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బూర్లె సుబ్బారావు, కోశాధికారిగా సుగ్గుల మధుసూదనరావు, భట్టిప్రోలు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా మద్దుల చంద్ర కిషోర్,ప్రధాన కార్యదర్శిగా కోట వెంకట నాగరాజన్,కోశాధికారిగా నాళం కోటేశ్వరరావు,శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా అచ్యుత నాగ రమేష్,ప్రధాన కార్యదర్శిగా కొత్త నాగ వెంకట రవితేజ, కోశాధికారిగా మానేపల్లి జగదీష్, వీరితోపాటు అన్ని సంఘాలలో ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శి , కార్యవర్గ సభ్యులు సుమారు 100 మంది పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. సాయిబాబా గారు మిగిలిన అతిథులు అందరూ మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా సంఘంలో బడుగు బలహీన వర్గాలకు సేవ చేసి వాసవి మాత సేవలో తరించాలి అని వివరించారు.నూతన అధ్యక్షులు తమ యొక్క భవిష్యత్ కార్యక్రమాలను తెలియజేసి అతిథులను శాలువాతో బొకేలతో సత్కరించారు.

# ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సలహాదారుగా బత్తుల మురళి ప్రమాణ స్వీకారం







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 13**

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామంలో ఆదివారం నాడు మహంకాళి అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సలహాదారుగా నియమితులైన నరసరావుపేటకు చెందిన ప్రముఖ సామాజికవేత్త బత్తుల మురళి ప్రమాణ స్వీకార మహోత్సవం రాష్ట్రస్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు. అయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆలోచించి సమర్థ వ్యక్తిగా బత్తుల మురళిని ఈ పదవికి ఎన్నుకోవడం ఎంతో హర్షకరం అని, నిస్వార్థంగా సేవలందిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన వ్యక్తికి ఈ పదవి వన్నె తెచ్చేలా ఉంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలందరూ సమాచార హక్కు చట్టం ప్రయోజనాలను తెలుసుకొని ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవాలి అని సూచించారు. అనంతరం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు శ్రీ మహంకాళి అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో 30 మంది మహిళలు పాల్గొన్నారు. తదుపరి యం.ఎ.యం కాలేజెస్ అధినేత మేదరమెట్ల రామశేషగిరిరావు సహకారంతో 200 మందికి భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె. అజయ్ ప్రసన్నకుమార్, గట్టుపల్లి సత్యనారాయణ, మట్టా ప్రసాద్, రంగిశెట్టి రామకృష్ణ, చేగు వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, బొలిశెట్టి రామమోహన్ రావు, వక్కలగడ్డ కోటేశ్వరరావు, ఊటుకూరి అప్పారావు, అన్నదాన సత్రం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం ఎమ్మెల్యే కాగిత పడిగాపులు

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 13**



పెడన నియోజకవర్గంలో సాగునీటి కొరత ను అధిగమించేందుకు శాసనసభలు కాగిత కృష్ణ ప్రసాద్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం నాడు బల్లిపర్రు లాకుల వద్ద కృష్ణ ప్రసాద్ దగ్గర ఉండి గేట్లు ఎత్తించిన సంగతి తెలిసిందే. రోజు గడిచినప్పటికీ గుడ్లవల్లేరు లాకులు వద్ద తగినంత నీటి ప్రవాహం కనిపించకపోవడంతో శాసనసభ్యులతో పాటు మరి కొంతమంది ప్రజా ప్రతినిధులు అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. బంటుమిల్లి కాలువ ద్వారా పెడన మండలం తో పాటు దిగువ మండలాలైన కృత్తివెన్ను బంటుమిల్లి ఆయకట్టుకు సాగునీరు వెళ్ళవలసి ఉంది. ఇప్పటికే వెద జల్లిన పొలాలు ఎండిపోతున్నాయి. సాగునీటి కోసం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిలో నీటిని అందించేందుకు శాసనసభ్యులు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో కూడా ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు.

# ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారం

**అద్భుతమైన సేవలు అందిస్తున్నందుకు ఈయ సేవలకుగాను మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించి, సత్కారం**

**పేట అర్బన్ సీఐ రమేష్ సేవలు ప్రశంసనీయం**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 13**

అర్బన్ సీఐ రమేష్ ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న నిబద్ధతకు విశేష ప్రశంసలు అందుకుంటున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను సానుకూలంగా విని, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని బాధితులకు న్యాయం అందించడంలో ఆయన ముందున్నారు. ప్రజల మన్ననలు పొందుతున్న సీఐ రమేష్ సీఐ రమేష్ తన సమర్థవంతమైన పనితీరుతో పట్టణ ప్రజల మన్ననలను పొందారు. ముఖ్యంగా, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయి. మాజీ మంత్రి ప్రత్తిపాటి చేతుల మీదుగా సత్కారం పత్తిపాటి గార్డెన్స్‌లో పత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు వేలాది మంది హాజరయ్యారు. ఈ క్యాంపు సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పకడ్బందీగా ఏర్పాట్లు చేసి, వీఐపీ ప్రోటోకాల్‌ను సమర్థవంతంగా నిర్వహించిన సీఐ రమేష్.

# ప్రజలకు అందించే అత్యవసర సేవలు అడ్డుకుంటే కఠిన చర్యలు కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, జూలై. 13.**



త్రాగునీటి సరఫరాకు ఆటంకం కల్గించిన 15 మంది ఆప్కాస్ కార్మికు లకు షోకాజ్ నోటీసులు జారీ గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన ఆప్కాస్ కార్మికుల్లో కొందరు అత్యవసర త్రాగునీటి సరఫరాకు అంతరాయం కల్గిస్తూ ఆదివారం విధులకు గైర్హాజరు అయ్యారు. కార్మికుల గైర్హాజరు వలన నగరంలో కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఆటంకం కల్గింది. అత్యవసర సేవలకు ఆటంకం కల్గించిన వారిలో 15 మందికి ఆదివారం షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. సోమవారం ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కాకుంటే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

